14–05–2020

అమరావతి

# కోవిడ్ –19 నివారణా చర్యలపై సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష

- డిప్యూటీ సీఎం ఆళ్లనాని, మంత్రి మోపిదేవి వెంకటరమణ సహా సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి హాజరు
- కంటైన్‌మెంట్ క్లస్టర్లలో అనుసరించాల్సిన ఎగ్జిట్ వ్యూహంపై సీఎంకు ప్రతిపాదనలు వివరించిన అధికారులు
- లాక్‌డౌన్ ఎగ్జిట్ ప్రక్రియలో అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశంలో కీలక నిర్ణయాలు

## కంటైన్‌మెంట్ క్లస్టర్లు:

- ఇప్పటి వరకూ రాష్ట్రంలో 290 కంటైన్‌మెంట్ క్లస్టర్లు
- 11159 గ్రామ సచివాలయాల్లో 151 సచివాలయాలు కంటైన్‌మెంట్ క్లస్టర్లలో  మొత్తం గ్రామ సచివాలయాల్లో 1.5 శాతం కంటైన్‌మెంట్ క్లస్టర్లలో
- 3,858 వార్డు సచివాలయాల్లో 551 కంటైన్‌మెంట్ క్లస్టర్లలో
- 14.31 శాతం వార్డు సచివాలయాల్లో కంటైన్‌మెంట్ క్లస్టర్లు

## ప్రస్తుతం రాష్ట్రంలో 290 క్లస్టర్లు

- వీటిలో 75 క్లస్టర్లలో 28 రోజులుగా కొత్త కేసులేవీ నమోదు కాలేదు.
- వాటిని డీనోటిఫై చేసి.. సాధారణ కార్యకలాపాలకు అనుమతి ఇవ్వాలని నిర్ణయం.

- కేసుల సంఖ్య, విస్తరణ అధికంగా ఉన్న 22 క్లస్టర్లలో 500 మీటర్లుల కంటైన్‌మెంట్ ఏరియా, 500 మీటర్ల బఫర్ కలుపుకుని 1 కి.మీ పరిధిలో కంటైన్‌మెంట్ ఆపరేషన్స్. ఇక్కడ ఆంక్షలు కఠినంగా కొనసాగుతాయి.
- మరొక 103 క్లస్టర్లలో (10, అంత కంటే తక్కువ కేసులు నమోదైన ప్రాంతాలు) 200 మీటర్లు మేర కంటైన్‌మెంట్, 200 మీటర్ల బఫర్ ఏరియాలు ఉంటాయి. ఇక్కడ కూడా ఆపరేషన్స్ కొనసాగుతాయి.
- 90 డార్మంట్ క్లస్టర్లలో (గడచిన 14 రోజుల్లో కేసులు నమోదు కాని ప్రాంతాలు) 200 మీటర్ల కంటైన్‌మెంట్ ఏరియా అమలు. కొత్తగా కేసులు రాని పక్షంలో మే 31 తర్వాత ఆ క్లస్టర్లలో సాధారణ కార్యకలాపాలకు అనుమతిస్తారు.
- ఎగ్జిట్ ప్లాన్‌లో భాగంగా థియేటర్లు, సినిమా హాళ్లు, రెస్టారెంట్లు, ప్రజా రవాణా, విద్యా సంస్థలు.. వీటిలో కూడా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటూ కార్యకలాపాలు ఎలా కొనసాగించాలో నిర్దిష్ట విధానాలు (ఎస్ఓపీ) సిద్ధం చేయాలని సీఎం ఆదేశం. వీటిపై ప్రణాళికను అందించాలన్న సీఎం.
- రాష్ట్రంలో ఉదయం 9 గంటలవరకూ 36 పాజిటివ్ కేసులు నమోదు
- ఇవికాక వివిధ రాష్ట్రాలనుంచి రాష్ట్రానికి వచ్చిన వారిలో మరో 32 కేసులు నమోదు
- ముంబై నుంచి వచ్చిన వారికి 29, ఒడిశా–2, బెంగాల్ –1 కేసులుగా నమోదు
- ముంబై నుంచి అనంతపురం వచ్చిన వారిలో ప్రబలంగా కనిపిస్తున్న కేసులు
- మహారాష్ట్ర నుంచి వచ్చిన వాళ్లలో పాజిటివ్ కేసులు అధికంగా ఉంటున్నాయన్న అధికారులు

**వలస కూలీలపై మానవతా దృక్పథం:**

- ఇతర రాష్ట్రాలనుంచి రాష్ట్రంలోకి ప్రవేశించి, రాష్ట్రం మీదుగా ఒడిశా, జార్ఖండ్, బిహార్ లాంటి రాష్ట్రాలకు సుదీర్ఘ దూరం నడుచుకుంటూ వెళ్తున్న కూలీలు, ఘటనలపై సమావేశంలో చర్చ
- సమీక్షా సమావేశంలో ఆవేదన వ్యక్తంచేసిన సీఎం
- చాలా మంది అవగాహన లేక, శ్రామిక రైళ్ల కోసం నిరీక్షించలేక నడుచుకుంటూ వెళ్తున్నారన్న అధికారులు
- వ్యవస్థీకృతంగా ఉంటే కనుక ఆయా రాష్ట్రాలతో మాట్లాడి పంపించడానికి అవకాశం ఉంటుందని వెల్లడించిన అధికారులు
- చెక్‌పోస్టులవద్ద గుర్తించిన పక్కనే ఉన్న సహాయ కేంద్రాలకు పంపిస్తున్నామని తెలిపిన అధికారులు
- అయినా సరే.. కొంతమంది రోడ్ల వెంట నడుచుకుంటూ వచ్చేస్తున్నారని వెల్లడించిన అధికారులు
- ఇలాంటి వారిని వారి వారి స్వస్థలాలకు పంపడంపై ఆలోచన చేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- వారికి ఆకలి బాధలు లేపకుండా భోజనం తాగునీరు సదుపాయాన్ని వెంటనే ఏర్పాటుచేయాలని సీఎం ఆదేశం
- నిర్దిష్ట దూరంలో భోజనం, తాగునీరు వారికి అందించేలా చూడాలన్న సీఎం

**జూలై 1 నాటికి ప్రతి పీహెచ్‌సీకీ ఒక బైక్:**

- టెలీమెడిసిన్‌ను మరింత పటిష్టంచేసే చర్యల్లో భాగంగా ప్రతి పీహెచ్‌సీకి ఒక బైక్.
- జులై 1 నాటికి అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశం
- అదే రోజు 108,104 అంబులెన్స్‌లు 1060 ప్రారంభం
- వీటితోపాటు బైక్ సర్వీసులు కూడా ప్రారంభం
- టెలిమెడిసిన్ ద్వారా ప్రిస్కిప్షన్ ప్రకారం మందులు డోర్‌డెలివరీ చేయడానికే బైక్‌ల వినియోగం

**సీఎం యాప్ :**

- ఈనెల 30వ తేదీన రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించే నాటికి మార్కెట్ ఇంటెలిజెన్స్, ప్రొక్యూర్‌మెంట్‌కోసం ఉద్దేశించిన  యాప్ అందుబాటులోకి రావాలన్న ముఖ్యమంత్రి
- దీనిపై కొత్తగా నియమించిన జేసీలకు శిక్షణ ఇస్తామన్న అధికారులు.